# TELUGU TELANGANA (CODE - 089)
# SAMPLE QUESTION PAPER
# CLASS X (2025-26)

**సమయం: 3 గంటలు** **మార్కులు: 80**

**General Instructions:**

1. This Question paper contains 4 sections. A, B, C and D. All Questions are compulsory and to be written in answer sheet only.
2. Section A has 1 Question. Attempt one Question (10 marks)
3. Section B has 2 Questions with internal choice. Attempt two Questions. (11 marks)
4. Section C has 9 Questions with internal choice. Attempt all 9 Questions. (29 marks)
5. Section D has 6 Questions with internal choice. Attempt all 6 Questions. (30 marks)
6. Read the instruction given in the main question before writing the answer.

**సూచనలు :**

1. ఈ ప్రశ్నా పత్రం ఎ, బి, సి మరియు డి అనే 4 విభాగాలను కలిగి ఉంది. అన్ని విభాగాల ప్రశ్నలకు సమాధానాలు రాయాలి.
2. 'ఎ' విభాగంలో ఒక ప్రశ్న ఉంటుంది. ఒక దానికి జవాబు రాయాలి. (10 marks)
3. 'బి' విభాగంలో రెండవ ప్రశ్నకు సమాధానం తప్పనిసరిగా రాయాలి, మూడవ ప్రశ్నలో a, bలలో నుండి ఒకటి ఎంచుకుని రాయాలి. (11 marks)
4. 'సి' విభాగంలో అంతర్గత ఎంపికతో తొమ్మిది ప్రశ్నలు ఉంటాయి. మొత్తం తొమ్మిది ప్రశ్నలకూ జవాబులు రాయాలి. (29 marks)
5. 'డి' విభాగంలో అంతర్గత ఎంపికతో ఆరు ప్రశ్నలు ఉంటాయి. ఆరు ప్రశ్నలకూ జవాబులు రాయాలి. (30 marks)
6. జవాబులు రాసే ముందు ప్రధాన ప్రశ్నలో ఇచ్చిన సూచనలను చదవండి.

## Section -A (విభాగం - ఎ)

**I . కింది గద్యాంశాన్ని చదివి, కింద ఇచ్చిన ప్రశ్నలకు సరైన జవాబులను ఎంచుకొని రాయండి. 5 X 2 = 10**

చరిత్రతో పని లేదనుకునే వారికి తప్ప ఇతరులందరూ నా ఆత్మకథ వలన ఎన్నో విషయాలు తెలుసుకుంటారని సంస్కృత వ్యాకరణం లో ఎవరెస్టు శిఖరమైన డాక్టర్ కండ్లకుంట అళహ సింగరాచార్యులు తమ "అధ్యాపకుడి ఆత్మకథ" పుస్తకంలో పేర్కొన్నారు. సూర్యాపేట సమీపంలో ఉన్న భక్తలాపురం గ్రామంలో 1930వ సంవత్సరంలో సింగరాచార్యులు జన్మించారు. సంస్కృత వ్యాకరణం బాగా తెలిసిన దేశంలోని అతి కొద్ది మంది పండితులలో సింగరాచార్యులు మొదటి వరుసలో ఉంటారు. "ఆంధ్ర సారస్వత పరిషత్తు" కళాశాల సంస్కృత వ్యాకరణ అధ్యాపకులుగా ప్రత్యేకంగా నియమించబడి అనేక సంవత్సరాలు వారి బోధన ద్వారా సంస్కృతం పై, సాహిత్యం పై, వ్యాకరణం పై పట్టును సాధించిన విద్యార్థులను తయారు చేశారు. ఈనాడు సంస్కృత వ్యాకరణంలో, అలంకార శాస్త్రాలలో మంచి పేరు సంపాదించిన వారిలో అనేకమంది సింగరాచార్యుల శిష్యులు కావడం గమనార్హం. వీరు అనేక

సంస్కృత గ్రంథాలను తెలుగులో రాశారు. భాసుడి నాటకాలను, శుక్రనీతి సారాన్ని, కూర్మ పురాణాన్ని అనువదించారు. మహాకవి కాళిదాసు మేఘ సందేశ కావ్యానికి వ్యాఖ్యానం రచించారు. దేవాలయాలపై వినబడే కొన్ని సుప్రభాతాలు సింగరాచార్యుల కలంలోనివే. ‘‘ఆంధ్ర మహాభారతంలో కృత్తద్ధిత ప్రయోగాలు" అనే కఠినమైన అంశాన్ని ఎంచుకొని, అతి సులువుగా పరిశోధన ముగించిన అళహ సింగరాచార్యులు 1985 వ సంవత్సరంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టాను పొందారు. వ్యాకరణ లోకానికి నిట్టూర్పులు మిగిల్చి ఇటీవలే వీరు అస్తమించారు.

**<u>ప్రశ్నలు :</u>**

I. వ్యాకరణ అధ్యాపకులుగా సింగరాచార్యులు పనిచేసిన కళాశాల.

(A) ఆంధ్ర విజ్ఞాన పరిషత్తు (B) ఆంధ్ర సారస్వత పరిషత్తు

(C) ఆంధ్ర గ్రంథాలయ పరిషత్తు (D) ఆంధ్ర భాషా పరిషత్తు

II. కాళిదాసు రచించిన కావ్యం పేరు.

(A) కుమారసంభవం (B) రామాయణం (C) మేఘసందేశం (D) శాకుంతలం

III. సింగరాచార్యులు పీహె .చ్. డి.కి ఎంచుకున్న అంశం పేరేమిటి?

(A) యోగాలు, ఆసనాలు (B) రాజులు, రాజ్యాలు

(C) శబ్దాలు, ధాతువులు (D) కృత్తద్ధిత ప్రయోగాలు

IV. “చరిత్రతో పని లేదనుకునే వారికి తప్ప నా ఆత్మకథ అందరికీ ఉపయోగం” ఇవి ఏ పుస్తకం లోని మాటలు.

(A)సైనికుని ఆత్మ వ్యథ (B) అధ్యాపకుని ఆత్మ కథ

(C) వైద్యుని స్వగతం (D) అతిథులకు స్వాగతం

V. దేవాలయాలపై వినబడే సింగరాచార్యుల రచనలు ఏవి?

(A) సుప్రభాతాలు (B) ప్రభాతాలు (C) మలయమారుతాలు (D) ప్రభోదాలు

## <u>Section - B (విభాగం - బి)</u>

**2. కింది విషయాన్ని చదివి, అర్థం చేసుకుని, 100 పదాలలో అడిగినట్లుగా ఒక లేఖ రాయండి. 1X6=6**

**<u>లేఖారచన</u>**

నీ పేరు రాజు. నువ్వు వరంగల్ జిల్లా కొండారం గ్రామంలో నివసిస్తున్నావు. కొత్తప్రభుత్వం ఏర్పాటు చేసిన ‘స్త్రీలకు ఉచిత బస్సు’ సౌకర్యాన్ని మీ గ్రామ మహిళలు ఏవిధంగా వినియోగించుకుంటున్నారో తెలియజేస్తూ, విజయవాడలో నివసిస్తున్న వెంకట్ కు రాస్తున్నట్లుగా ఒక లేఖ రాయండి.

**3. కింది ప్రక్రియలలో <u>ఒకదానికి</u> 100** పదాలలో **జవాబు రాయండి. 1X5=5**

**<u>(a) దినచర్య</u>**

నీ పేరు రోహన్. నువ్వు తరగతిలో ప్రథమస్థానంలో ఉన్న రాజుతో సమానంగా చదువుతున్నావు. కానీ రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలలో నువ్వు ప్రధాన ఆటగాడిగా ఉండటం వల్ల పరీక్షలకు తగిన సమయం లేక, మార్కులు తక్కువగా

వచ్చాయి. క్రికెట్ లో మాత్రం మొదటి బహుమతి లభించింది. నీ మనోభావాలను గురించి దినచర్య రూపంలో రాయండి.

**(b) వార్తారచన (అన్ని ఆధారాలను తప్పనిసరిగా ఉపయోగించాలి.)**

నీ పేరు కళ్యాణ్ నువ్వు నల్లగొండలో విద్యాభారతి పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నావు. మీ పాఠశాలలో "ప్రథమ చికిత్స అవగాహన సదస్సు" ఏర్పాటు చేశారు. కింది సూచనలు ఆధారంగా ఏదైనా దిన పత్రికకు వార్తా నివేదిక రాయండి.

**ఆధారాలు:**

రెడ్ క్రాస్ సంస్థ , విద్యాభారతి పాఠశాల వారు సంయుక్తంగా ఏర్పరచిన సదస్సు, ప్రముఖవైద్యులు, విద్యార్థులకు ప్రథమ చికిత్స అవసరం. గాయాలు, గుండె నొప్పి వచ్చిన, తేలు, పాము కాటు, ప్రథమ చికిత్సలు, ఆరోగ్యమే మహాభాగ్యం అంశం, వక్తృత్వ పోటీ, కళ్యాణ్, విజేత, బహుమతి ప్రధానం, ప్రధానోపాధ్యాయులు, వందన సమర్పణ.

## Section - C (విభాగం - సి)

**4. కింది సంధి ప్రశ్నలకు జవాబులు** గుర్తించి **రాయండి.** **4X1=4**

**సూత్రము: ప్రథము మీది పరుషములకు గ స డ ద వ లు బహుళముగానగు .**

I. పై సూత్రము ఏ సంధికి చెందినది

(A) పడ్వాదిసంధి (B) రుగాగమసంధి (C) గసడదవాదేశసంధి (D) ద్విరుక్తటకారసంధి

II. ప్రథమా విభక్తి బహువచన ప్రత్యయం అనగా ఇది.

(A) చు (B) పు (C) లు (D) కు

III. పట్టపురాణి – ఈ పదాన్ని విడదీయండి.

(A) పట్టపు + రాణి (B) పట్టము + రాణి (C) రాణి + రాణి (D) పట్టు + రాణి

IV. చిరు + అడవి = _______________

(A) చిర్రడవి (B) పెద్దడవి (C) చిట్టడవి (D) చిన్నడవి

**5. కింది పద్య పాదమునకు గురులఘువులు గుర్తించి, గణవిభజన చేసి, ప్రశ్నలకు జవాబులు గుర్తించి రాయండి.**

**అనవుడు నల్ల నవ్వి కమలానన యిట్లను,లెస్సగాక,యో** **4X1=4**

I. ఈ పద్యపాదమునందు యతిమైత్రి స్థానాక్షరములు ఏవి?

(A) 1 నుండి 10 (B) 1 నుండి 11 (C) 1 నుండి 12 (D) 1 నుండి 14

II. ఈ పాదము ఏ పద్యమునకు చెందినది?

(A) ఉత్పలమాల (B) చంపక మాల (C) శార్దూలం (D) మత్తేభం

III. చంపకమాలలో ఉండే గణాలేవి?

(A) నజభజజజర (B) సభరనమయవ (C) భరనభభరవ (D) మసజసతతగ

IV. ప్రాసాక్షరము అనగా ----

(A) పద్యపాదంలో మొదటి అక్షరం (B) పద్యపాదంలో పన్నెండవ అక్షరం

(C) పద్య పాదంలో పదవ అక్షరం (D) పద్యపాదంలో రెండవ అక్షరం

**6. కింది సమాస ప్రశ్నలకు జవాబులు గుర్తించి రాయండి. 4X1=4**

I. 'ఉపమాన ఉపమేయాలకు అభేదం చెప్పడం' - ఏ సమాస లక్షణం?

(A) ద్వంద్వ సమాసం (B) ద్విగు సమాసం (C) రూపక సమాసం (D) బహువ్రీహి

II. ద్విగు సమాస లక్షణం...

(A) ఉభయపద అర్థ ప్రాధాన్యం (B) అన్యపద అర్థ ప్రాధాన్యం

(C) సంఖ్యా వాచక విశేషణం పూర్వపదంగా కలిగి ఉండడం (D) పైవన్నీ సరైనవే

III. బహువ్రీహి సమాసానికి ఉదాహరణ ఏది?

(A) భవసంహరణములు (B) దశదిక్కులు

(C) జ్ఞానజ్యోతి (D) నీలవేణి

IV. 'నకులసహదేవులు' ఏ సమాసము?

(A) రూపక సమాసము (B) ద్వంద్వ సమాసము

(C) బహువ్రీహి సమాసము (D) ద్విగుసమాసము

**7. కింది వాటికి అడిగిన విధంగా అలంకారాలు గుర్తించి రాయండి. 4X1=4**

I. వివేకానందుడు ప్రపంచానికే సందేశం ఇచ్చాడు. మహనీయులు చేయలేని పని లేదుకదా!

ఈ వాక్యంలోని అలంకారం ----

(A) ఉపమాలంకారం (B) అతిశయోక్తి అలంకారం

(C) అర్థాంతరాన్యాసాలంకారం (D) క్రమాలంకారం

II. ఉపమాలంకార లక్షణం ---

(A) సహజ స్థితిని ఎన్నోరెట్లు ఎక్కువ చేసి చెప్పడం

(B) సామాన్యవిషయాన్ని విశేషవిషయం చేతకాని, విశేషవిషయాన్ని సామాన్యవిషయం చేత కాని సమర్థించడం

(C) ఉపమాన ఉపమేయాలకు మనోహరమైన సాదృశ్యం చెప్పడం

(D) ముందు చెప్పిన విషయాలకు అదే క్రమంలో అన్వయం చెప్పడం

III. "అమరావతి, రాజమహేంద్రవరం నగరాలు కృష్ణా, గోదావరి నదుల ఒడ్డున ఉన్నాయి." ఇందులోని అలంకారం?

(A) అతిశయోక్త్యాలంకారం (B) ఉపమాలంకారం

(C) అర్థాంతరన్యాసాలంకారం (D) క్రమాలంకారం

IV. ఉపమానము అంటే ఏమిటి?

(A) ప్రసిద్ధ వస్తువు (B) ప్రస్తుత వస్తువు

(C) మూడవ వస్తువు (D) ఇవేవీ కాదు

**8. కింది వాక్యాలు చదవండి. అందులోని పర్యాయపదాలు గుర్తించి రాయండి. 2X1=2**

I. అడవిలో ఏనుగుల గుంపు ఉంది. ఆ గుంపుకు ఒక గజము నాయకత్వం వహిస్తుంది. ఆ కరి చాలా శక్తి కలిగి ఉంది.

(A) ఏనుగు, గజము, గుంపు (B) ఏనుగు, గజము, కరి

(C) ఏనుగు, గజము, అడవి (D) పులి, గజము, నాగము

II. **కనకం -** పదానికి పర్యాయ పదాలు

(A) బంగారం, హిరణ్యం (B) హేమం, సువర్ణం (C) A మరియు B (D) ఇనుడు, సూర్యుడు

**9. కింది జాతీయానికి అర్థమును, అర్థవంతమైన జాతీయ ప్రయోగాన్ని గుర్తించి రాయండి. 2X1=2**

I. సుగ్రీవాజ్ఞ

(A) విపరీతమైన ఆవేశం (B) తిరుగులేనిశాసనం (C) చూసినది చూసినట్లు (D) మోసంతో ఓడించటం

II. ఈ క్రింది వాక్యాలలో అర్థవంతమైన జాతీయ ప్రయోగాన్ని గుర్తించండి.

(A) కొందరు రైతులు వడ్డీ వ్యాపారుల కబంధహస్తాలలో చిక్కుకొని విలవిలలాడుతున్నారు.

(B) కొందరు రైతులు వడ్డీ వ్యాపారుల కోసం ఆనందంగాఎదురు చూస్తారు..

(C) వరదల వల్ల రైతులు ఎంతగానో నష్టపోయి, దుఃఖిస్తున్నారు.

(D) కొందరు రైతులు ప్రభుత్వ పథకాలతో చక్కని లాభాలు గడిస్తున్నారు.

**10. కింది సామెతకు అర్థము, అర్థానికి సామెతను గుర్తించి రాయండి. 2X1=2**

**I.** అక్క చుట్టమైతే లెక్క చుట్టమా

(A) డబ్బు ముందు రక్తసంబంధాలు పనికిరావు. (B) శ్రమ ఎక్కువ ఫలితం తక్కువ

(C) ప్రయోజనం లేని పని (D) వయస్సు చిన్నదైనా సమస్యలు అధికం

**II.** కష్టం మీద కష్టం వెంట వెంటనే రావడం.

(A) అతి రహస్యం బట్టబయలు (B) ఎద్దుపుండు కాకికి ముద్దు

(C) పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్టు (D) అభ్యాసం కూసు విద్య

**11. కింది పాఠ్యాంశములకు ప్రక్రియలు గుర్తించి రాయండి. 2X1=2**

I. కొత్తబాట' పాఠము ఏ ప్రక్రియకు చెందినది?

(A) కథానిక (B) చారిత్రక వ్యాసం (C) కావ్యం (D) సంపాదకీయ వ్యాసం

II. కావ్య ప్రక్రియ ఏ పాఠమునకు చెందినది?

(A) గోలకొండ (B) భిక్ష (C) కొత్తబాట (D) లక్ష్యసిద్ధి

**12. కింది పరిచిత గద్యాంశమును చదివి, అడిగిన ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి రాయండి. 5X1=5**

అవును నిజంగనె! ఏకసిస్తుగ పాదరసం వొల్కవోసినట్లు ఈ చెర్వు ఎన్నెలకు మెరుస్తుండది. గని, ఇల్లలుకంగనె పండుగైతాది? ఈ పాయకుంటల కెళ్ళి పెద్ద కొర్రమాన్లు చెంగు చెంగున దుంకుకుంట ఎగిరి సన్న చాపలను గుట్కు గుట్కు మనుకుంట సుడిగుండాలను లేప్తనే ఉండవి. గవిన్ల గుడ్డెలుగులు చెదల పుట్టలను గోళ్ళగీకి పుట్టకు పుట్ట పెరుగుల గెట్టెలను మెక్కింది జాలక, చెట్ల శికెలకు ఎగవాకి జెంటి తేనెలు ఆపూటం జుర్రుకొన్నది సాలక, ఆ పూట కల్లుకు గట్టిన ఈతలొట్టి కోసం ఈడ్కి ఆడ్కి కాళ్ళు గాలిన పిల్లులోలె ఆసువోస్తనే ఉండవి. అని, మనసుల అనుకుంట, ఈ గుడ్డెల్గులను జూసే కంటిని అట్ల మీదిమీదికి సారిచ్చేట్యాళ్ళకు గట్టుమీద జారుడు బండల ఎన్క అల్గుదుంకె కాడ, చిర్తగండు ఆ కాదు ఆడిదే! అప్పుడే ఈనిందే ఏమో? కండ్లు గానక పొట్టాపతికి గాండ్రుగాండ్రు మనుకుంట తన పొట్టన పుట్టిన కూనల్నే నముల్క మింగ జూస్తుండది. ఆ పక్కనే గొర్రెపోతును అమాతం మందు గుడిగెలు మింగినట్లు మింగిన తాసుపాము సీకెర చెట్టుకు తీగోలె సుట్టుకున్నది. తిన్నది అరుగని పూడువాము గురిగింజలోలె గుడ్లు మిట్కుమిట్కున మిట్కరిచ్చుకుంట సుట్టకుదురోలె సుట్టుకొని 'అతీ గతీ' ఎరుగకుండ వడ్డది. ఆడాడ నక్కలు పొంచుకొని అదునుగాస్తున్న పాలిపెర గండ్లవడ్తనె ఉండది.

<u>**ప్రశ్నలు:**</u>

I. చెట్ల కొనలకు ఎగబాకి జుంటితేనెలు తాగినది ఎవరు?

(A) పిల్లులు (B) చిర్తగండు

(C) గుడ్డెలుగు (D) తాసుపాము

II . గట్టుమీద జారుడు బండల వెనుక అలుగుదుంకె కాడ ఉన్నది ఏది?

(A) ఆడ చిరుత (B) మగ చిరుత

(C) గొర్రెపోతు (D) పూడువాము

III. పై గద్యాంశంలో 'మెరుస్తుండది' అని దేనిని వర్ణిస్తున్నారు?

(A) వెన్నెల (B) పాదరసం

(C) చెరువు (D) గ్రామం

IV. అదునుకోసం ఎదురు చూస్తున్నవి ఏవి?

(A) అప్పుడే పుట్టిన కూనలు (B) సీకెరచెట్టు

(C) కొర్రమాన్లు (D) నక్కలు

V. పై గద్యాంశంలో వర్ణన దేనికి సంబంధించినది?

(A) రచయిత్రి ఊరి ముందు ఉన్న పకృతి మాత్రమే

(B) అడవి జంతువుల ఆహారపు అలవాట్లు

(C) రచయిత్రి ఊరిముందు ఉన్నప్రకృతి తో పాటు అంతర్లీనంగా ఊరి జనుల తీరును

(D) రచయిత్రి చిన్ననాటిజ్ఞాపకాలు.

(లేదా)

**క్రింది పద్యము చదివి, దాని దిగువ ఇవ్వబడిన ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి రాయండి.**

ఊరూరం జనులెల్ల భిక్షమిడరో, యుండంగుహల్లల్గవో
చీరానీకము వీథులందొరకదో, శీతామృత స్వచ్ఛవాః
పూరం బేరుల బారదో, తపసులం బ్రోవంగ నీ వోపవో
చేరం బోవుదురేల రాజుల జనుల్ శ్రీకాళహస్తీశ్వరా!

__ప్రశ్నలు :__

VI. ప్రజలు ఎవరిని ఆశ్రయిస్తారు?

(A) రాజులను (B) ప్రజలను (C) మునులను (D) రాణులను

VII. వస్త్రాలు ఎక్కడ దొరుకుతాయి?

(A) అడవుల్లో (B) వీధుల్లో (C) కొండకోనల్లో (D) ఏరులలో

VIII. ఈ పద్యం ఎవరిని సంబోధిస్తూ రాయబడినది?

(A) ఇంద్రుని (B) యముడిని (C) శివుడిని (D) వాయువును

IX. కాళహస్తీశ్వర శతక కర్త ఎవరు?

(A) మారద వెంకయ్య (B)బమ్మెర పోతన (C) ధూర్జటి (D) ఎలకూచి బాల సరస్వతి

X . స్వచ్ఛమైన నీరు ఎక్కడ పారుతుంది?

(A) ఏరుల్లో (B) సముద్రాల్లో (C) ఎడారుల్లో (D) కాలువల్లో

## Section - D (విభాగం - డి)

**13. కింది ప్రశ్నలలో __రెండింటికి__ సంగ్రహంగా జవాబు రాయండి.** **2X2=4**

I. ఆడినమాట తప్పగూడదు ఎందుకు?

II. మీ దృష్టిలో అపూర్వ కీర్తిమంతుడంటే ఎట్లా ఉండాలి?

III.'మనుషులు పదుగురు కూడితే ఒక ఊరవుతుంది' అని సినారె ఎందుకు అని ఉంటారు?

IV. భిక్ష పాఠం ఆధారంగా వ్యాసుడు ప్రవర్తించిన తీరుపై మీ అభిప్రాయం రాయండి.

**14. కింది ప్రశ్నలలో __రెండింటికి__ సంగ్రహంగా జవాబు రాయండి.** **2X2=4**

I. చెరువుల ప్రాముఖ్యత ఏమిటి?

II. ఈనాడు పట్టణాలలో జనాభా అధికమవడం వలన కలిగే ఇబ్బందులు ఏమిటి?

III. తన కాళ్ళమీద తను నిలబడటం అంటే ఏమిటి?

IV. మనుమరాలి మాటలు విని తాతయ్య ఎందుకు అబ్బురపడ్డాడు.

**15. కింది ప్రశ్నలలో <u>ఒకదానికి</u> విపులంగా జవాబు రాయండి.** **1X4=4**

I. గోలకొండ పట్టణం అందచందాలు, వైభవం, విశిష్టత గూర్చి విశ్లేషించండి.

II. కొత్తబాట పాఠ్యభాగం ఆధారంగా పల్లెల్లో వచ్చిన మార్పులను విశ్లేషిస్తూ రాయండి.

**16. కింది ప్రశ్నలలో <u>ఒకదానికి</u> విపులంగా జవాబు రాయండి.** **1X4=4**

I. శతక పద్యాలలోని నీతులు నిత్య జీవితంలో ఎట్లా ఉపయోగపడతాయో విశ్లేషించి రాయండి.

II. 'జీవనభాష్యం' అందించే సందేశాన్ని మీ సొంతమాటల్లో వివరించండి.

**17. కింది పద్యాలలో <u>ఒక దానికి</u> అన్వయ క్రమంలో ప్రతి పదార్థాలు రాయండి.** **1X6=6**

**I.** కారే రాజులు? రాజ్యముల్ గలుగవే? గర్వోన్నతిం బొందరే?
వారేరీ సిరి మూట గట్టుకొని పోవంజాలిరే ? భూమిపైఁ
బేరైనం గలదే? శిబిప్రముఖులుం బ్రీతిన్ యశఃకాములై
యీరే కోర్కులు? వారలన్ మఱచిరే యిక్కాలమున్ భార్గవా!

**(లేదా)**

II. ఆ కంఠంబుగనిప్డు మాధుకర భిక్షాన్నంబు భక్షింపఁగా
లేకున్నం గడునంగలార్చెదవు మేలే? లెస్స! శాంతుండవే!
నీ కంటెన్ మతిహీనులే కటకటా! నీవార ముష్టింపచుల్
శాకాహారులు గంద భోజులు, శిలోంఛ ప్రక్రముల్ తాపసుల్

**18. కింది ఉపవాచక ప్రశ్నలలో రెండింటికి విపులంగా జవాబు రాయండి.** **2X4=8**

I వాలి, సుగ్రీవుల విరోధం గురించి రాయండి.

II. రామాయణాన్ని ఎందుకు చదవాలి?

III భరతుని పాదుకా పట్టాభిషేకం గురించి రాయండి?

IV. రామ, రావణ యుద్ధాన్ని వర్ణించండి.

..*****